మున్సిపాలిటీలో విలీనం చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నాగిరెడ్డిగూడను మున్సిపాలిటీలో విలీనం చేయాలి

మొయినాబాద్, మార్చి27: హైదరాబాద్ నగరానికి తాగు నీరు అందిస్తున్న జంట జలాశయాల్లో ఒకటైన హిమాయత్‌సాగర్ చెరువును ఆనుకుని తమ గ్రామం ఉంటుందని, నగరానికి అతి సమీపంలో ఉన్న అభివృద్ధికి చాలా దూరంలో ఉందని తమ గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరుతూ గ్రామస్తులు వేడుకుంటున్నారు. అందులో భాగంగా మొయినాబాద్ మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామాన్ని మొయినాబాద్ మున్సిపాలిటీలో విలీనం చేయాలని గురువారం గ్రామస్తులు శాసన సభ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. నాగిరెడ్డిగూడ గ్రామ రెవెన్యూలోని భూములు రిజిస్ట్రేషన్లు ధరణి రాక ముందు హైదరాబాద్‌లోనే అయ్యేవని చెప్పారు. మా గ్రామం 1980-82 వరకు హూడా పరిధిలో ఉండేదని చెప్పారు. అభివృద్ధి జరగాలి అంటే తప్ప నిసరిగా మా గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయాలని గ్రామస్తులు వేడుకున్నారు. వారిని కలిసిన వారిలో నాయకులు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ సద్గుణచారి, మాజీ ఎంపీటీసీ జీనుకుంట అర్జున్, నాయకులు సుధాకర్, మాణిక్యం, వినోద్‌కుమార్, మహేందర్, యాదగిరి, మల్లేష్, అశోక్, రవీందర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలం, ఎం మల్లేష్, ముత్యాలుయాదవ్ పాల్గొన్నారు.

మంచాల సహకార సంఘం సీఈవో సస్పెన్షన్

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ హనుమంత్‌రెడ్డి

మంచాల, మార్చి 27: మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు సీఈవోగా పనిచేసిన ఎం శ్రీనివాస్‌ను గురువారం సస్పెండ్ చేస్తూ జిల్లా డీసీవో ఆదేశాలు జారీ చేశారని సహకార సంఘం చైర్మన్ హనుమంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న సహకార సంఘం చైర్మన్ పుల్లారెడ్డితో పాటు బ్యాంకు సీఈవో శ్రీనివాస్ నూతన భవన నిర్మాణం కోసం అవినీతికి పాల్పడినట్లు చెప్పారు. సీఈవో స్థానంలో ఇన్‌చార్జి సీఈవోగా ఎ.రమేశ్, క్యాషియర్‌గా కె.సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్‌గా లింగం, సేల్స్ మ్యాన్‌గా శ్రీకాంత్‌లను నియమిస్తూ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాంరెడ్డి, వెంకటేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం సమీపంలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకుడు సైదాన్‌కు ఓయూ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం గురువారం అతడిని సత్కరించి అభినందించింది.

- ఇబ్రహీంపట్నం, మార్చి 27

మొయినాబాద్ మండల విద్యాధికారిగా కె వెంకటయ్య బాధ్యతలు నిర్వహించడంతో పాటు అజీజ్‌నగర్, కనకమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించారు. మార్చి నెలతో ఉద్యోగ విరమణ పొందనున్న నేపథ్యంలో వెంకటయ్య దంపతులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్సీలు జనార్దన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి సన్మానించారు.

- మొయినాబాద్, మార్చి27:

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కడ్తాల్, మార్చి 27: గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. కడ్తాల్ గ్రామ పంచాయతీలోని 1, 2, 3వ వార్డుల్లో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్, ఎస్సీ సబ్ ప్లాన్ పథకంలో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామచంద్రయ్య, జంగయ్య, శ్రీకాంత్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కారులో మంటలు

చేవెళ్ల రూరల్, మార్చి 27 : కారు ఇంజిన్ నుంచి మంటలు ఏర్పడి కారు దగ్ధమైన ఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి వివరాల ప్రకారం మండల పరిధి కేసారం గ్రామానికి చెందిన కవ్వ గూడం రాజశేఖర్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన కారులో కేసారం గేట్ నుంచి హైదరాబాద్ వెళ్తున్నాడు. మార్గంమధ్యంలో కందవాడ గేట్ సమీపంలో కారులోంచి మంటలు వచ్చాయి. వెంటనే కారును పక్కకు ఆపి ఫైర్‌ఇంజన్‌కు సమాచారం అందించాడు. సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేసరికే కారు పూర్తిగా దగ్ధమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి

రాచకొండ సీపీ సుధీర్‌బాబుకు వినతిపత్రం అందజేసిన సీపీఎం నాయకులు

తుర్కయాంజాల్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఇబ్రహీంపట్నం, మార్చి 27 : 2007సంవత్సరంలో ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లి సర్వేనెంబర్ 189/1.203లో పేదలకు ఇచ్చిన ఇంటిస్థలం లబ్ధిదారులకే చెందే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలని కోరుతూ.. గురువారం రాచకొండ సీపీ సుధీర్‌బాబుకు కమిషనరేట్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. 2007లో అప్పటి ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం నాగన్‌పల్లి సమీపంలో పేదలకు 60గజాల చొప్పున ఇంటిస్థలం పట్టాలిచ్చి నక్ష ప్రకారం పొజిషన్ కూడా చూపించిందన్నారు. ఈ ఇండ్ల స్థలాలను రామోజీ యాజమాన్యం ఆక్రమించి లబ్ధిదారులను ఆ స్థలాల్లోకి రాకుండా ఇబ్బందులు పెడుతుందని, ఇంటి స్థలాలకు వెళ్లే దారిలో కందకాలు తీశారని, హోటల్ వ్యర్థాలు పోస్తున్నారని తెలిపారు. 2022 సంవత్సరంలో ఈ ఇండ్ల స్థలాల పొజిషన్‌లోకి వెళ్లినప్పుడు అప్పుడున్న రెవెన్యూ, పోలీసు అధికారులు రామోజీ ఫిలింసిటీ యాజమాన్యాన్ని పిలిచి చర్చలు జరిపి 20ఎకరాల నాలుగు గుంటలకు బదులుగా బయట ఇతర సర్వేనంబర్‌లో 25ఎకరాల భూమిని ప్రభుత్వం ద్వారా కొని ఇంటిస్థలం పొందిన లబ్ధిదారులందరికీ లేఅవుట్ చేసి ప్లాట్లు ఇస్తామని పోలీసుల సమక్షంలో జాయింట్ కలెక్టర్‌కు రాసి ఇవ్వటం జరిగిందన్నారు. కానీ, నేటికి పరిష్కారం చూపకుండా రామోజీ యాజమాన్యం ఇంటిస్థలాల లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతుందని, పేదలకు ఇంటి స్థలాల్లోకి వెళితే పోలీసులు, లబ్ధిదారులను సీపీఎం నాయకత్వాన్ని అడ్డుకుని అక్రమంగా అరెస్టుచేశారని తెలిపారు. ఇంటిస్థలాల సమస్యను సంబంధిత అధికారులతో ప్రభుత్వం మాట్లాడి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు డీజీ నర్సింహారావు, జిల్లా నాయకులు సామేల్, జంగయ్య, బుగ్గరాములు, జగన్ తదితరులున్నారు.

పేదల భూములను ఆక్రమించింది..

మొయినాబాద్ : గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను రామోజీ ఫిలింసిటీ యాజమాన్యం అక్రమంగా ఆక్రమించి పేదల పొట్టకొడుతుందని, ఆ ఇంటి స్థలాలను పేదలకు తిరిగి పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. రామోజీ ఫిలింసిటీ భూ పోరాటంలో సీపీఎం నాయకుల అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్ మాట్లాడారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన రామోజీ ఫిలింసిటీ యాజమాన్యంపై అసైన్‌మెంట్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం మండల కన్వీనర్ సీహెచ్ ప్రవీణ్‌కుమార్, ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు రాజేందర్, సాయి, వెంకటేశ్, కృష్ణ, శ్రీను, యాదగిరి, ఇస్మాయిల్, బాలు, డాన్ పాల్గొన్నారు.

ప్రజాపాలన కాదు.. రాక్షస పాలన

యాచారం : రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. రాక్షస పాలన కొనసాగుతుందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అంజయ్య అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో ఇంటి స్థలాలకు వెళ్లిన సీపీఎం నాయకుల అక్రమ అరెస్టును, ఫార్మాసిటీ బాధిత రైతులకు అండగా చేపట్టిన సీపీఎం పాదయాత్రకు అనుమతులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. సాగర్-హైదరాబాద్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాల కోసం రామోజీ ఫిల్మ్‌సిటీ వెళ్లిన సీపీఎం నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జంగయ్య, చందునాయక్, జగన్, విప్లవకుమార్, శ్రీరాములు, శ్రీశైలం, రమేశ్, లక్ష్మణ్, రాములు తదితరులున్నారు.

రాచకొండ సీపీ సుధీర్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ఇతర నాయకులు

అక్రమ కేసులు ఎత్తివేయాలి

తుర్కయాంజాల్ : పట్టాలు పొందిన పేదల ఇండ్ల స్థలాల్లోకి పేదలతో కలిసి శాంతియుతంగా వెళ్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా నాయకులపై పోలీసులు సాగించిన నిర్బంధకాండ, అక్రమ కేసులను ఖండిస్తూ మున్సిపాలిటీ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శి కిషన్ మాట్లాడారు. సీపీఎం నాయకులపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వాటిని వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

మంచాలలో రాస్తారోకో..

మంచాల : సీపీఎం పార్టీ నాయకులను అక్రమంగా అరెస్ట్‌కు నిరసనగా గురువారం మంచాల మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి రావుల జంగయ్య మాట్లాడుతూ రామోజీ ఫిల్మ్‌సిటీలో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల కోసం వెళ్లిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి యాదయ్యతో పాటు నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు యాదయ్య, జంగయ్య, జగన్, వెంకటేశ్, పాండు, బాల్‌రాజ్, సుధాకర్ పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాల వేలం

చేవెళ్లటౌన్, మార్చి 27: చేవెళ్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయడం జరుగుతుందని చేవెళ్ల ఎక్సైజ్ సీఐ శ్రీలత, ఎస్సై ఖాజా మైనుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు చేవెళ్ల మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11గంటలకు ద్విచక్ర వాహనాలు బహిరంగా వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

ఆలయ హుండీల లెక్కింపు

కడ్తాల్, మార్చి 27: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని మైసమ్మ, శివాలయ, రామాలయాలకు సంబంధించిన హుండీల్లోని ఆదాయాన్ని గురువారం జిల్లా దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ టి.శేఖర్ సమక్షంలో మైసమ్మతల్లి హుండీలను లెక్కించినట్లు అధికారులు తెలిపారు. 60 రోజులకు సంబంధించిన ఆదాయాన్ని లెక్కించగా, రూ.12,01,567 వచ్చినట్లు ఈవో స్నేహలత, ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలీపంతూనాయక్ తెలిపారు. ఈ మొత్తాన్ని కెనరా బ్యాంక్‌లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ రమావత్, ఈవో స్నేహలత, ఆలయ నిర్వాహకులు ఆర్పీ భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, ఆలయ సిబ్బంది యాదగిరి, కృష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివాస్, పత్యానాయక్, హర్షవర్ధన్, లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచులు

కేశంపేట : పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు

కేశంపేట, మార్చి 27: అణచివేత అధికమైతే తిరుగుబాటు తీవ్రమవుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకోవాలని కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ సమావేశాలను ముట్టడిస్తారన్న అనుమానంతో పలువురు మాజీ సర్పంచ్‌లను కేశంపేట పోలీసులు గురువారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా పోలీసుల చేత అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో కనువిప్పు కలిగేలా చేస్తామన్నారు. బిల్లుల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, అలా కుదరని పక్షంలో సర్పంచ్ సంఘం రాష్ట్ర కమిటీతో చర్చలు జరిపి ఎప్పుడు చెల్లిస్తారన్న విషయాన్ని తెలియజేయాలన్నారు. కానీ ఇవేమీ చేయకుండా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిన ప్రతిసారి పల్లెల్లోని మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకోవడం భావ్యంకాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్‌లు కామ్లెకార్ నవీన్‌కుమార్, ఆంజనేయులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం అక్రమం

కడ్తాల్, మార్చి 27: పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపడానికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి మండిపడ్డారు. గ్రామ పంచాయతీలకు బకాయి పడ్డ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఛలో అసెంబ్లీకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో, మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్ట్ చేసి ఠాణాలను తరలించారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిరసన

ఆమనగల్లు : పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లుల విడుదలకై రాష్ట్ర వ్యాప్తంగా ఛలో అసెంబ్లీకి పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తుగా మండలంలోని మాజీ సర్పంచులు శ్రీనూనాయక్, లక్ష్మణ్, మల్లమ్మ యాదయ్యలను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఠాణాకు తరలింపు..

కడ్తాల్ : మాజీ సర్పంచ్‌లు ఛలో అసెంబ్లీ పిలుపునిచ్చిన నేపథ్యంలో, గురువారం ఉదయం మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌లకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో తులసీరాంనాయక్, హరిచంద్‌నాయక్, భూనాథ్ నాయక్, సాయిలు ఉన్నారు.

అక్రమ అరెస్టులు అమానుషం

చేవెళ్ల రూరల్, మార్చి 27 : గురువారం ఛలో అసెంబ్లీ ముట్టడిలో పాల్గొనేందుకు వెళ్తున్న చేవెళ్ల మండల పరిధి దేవరంపల్లి మాజీ సర్పంచ్ నరహరిరెడ్డిని భానూర్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు రావాల్సిన బిల్లులు ఇవ్వకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఛలో అసెంబ్లీ ముట్టడి పిలుపునివ్వడంతో కార్యక్రమానికి తరలివెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం అమానుషమన్నారు. మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పోలీసుల అదుపులో ఉన్న సీపీఎం నాయకులు

ఫార్మాసిటీ బాధిత రైతులకు న్యాయం చేయాలి

యాచారం, మార్చి27: ఫార్మాసిటీ బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు చేపట్టనున్న సీపీఎం పాదయాత్రకు ప్రభుత్వం అనుమతులివ్వకపోవడంతో గురువారం జరగాల్సిన పాదయాత్ర వాయిదా పడిన విషయం తెలిసిందే. పైగా సీపీఎం నాయకులు ఆందోళనలు చేపడుతారని పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా, సీపీఎం నాయకులు భూషణ్, కుమార్, లాజర్, యాదయ్య, పెంటయ్యలను ఉదయం తెల్లవారుజామునే హౌస్ అరెస్టు చేసి హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీకి తరలించారు. దీనిని సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ తీవ్రంగా ఖండించారు. ఐపీఎల్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఫార్మా బాధిత రైతులకు ఇవ్వకపోవడం పట్ల ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు. త్వరలోనే పాదయాత్ర చేపట్టి తీరుతామని ఆయన స్పష్టం చేశారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, విద్యార్థులు

కేశంపేట, మార్చి 27: ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, తహసీల్దార్ మీర్ ఆజంఅలీ అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో ఆదర్శ విద్యాలయ విద్యార్థులు గురువారం భారీ ర్యాలీ నిర్వహించి ముఖ్యకూడలిలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్లాస్టిక్ వాడకం బాగా పెరిగిందని, దానిని నిర్మూలించాల్సిన బాధ్యత విద్యార్థులతోపాటు యువతపై ఉందన్నారు. చిన్నారులు ప్లాస్టిక్ వాడకంవల్ల కలిగే అనార్థాల గురించి తల్లిదండ్రులకు వివరించి ఇంట్లో పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నివారించేందుకు కృషి చేయాలన్నారు. పల్లెల్లోకి చెత్త సేకరణకోసం వస్తున్న ట్రాక్టర్లల్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఆర్ఐ నివేదిత, ఏపీఎం అజీజ్‌అహ్మద్, మండల పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ప్రకాశ్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పన్ను చెల్లించకుంటే ఆస్తులు జప్తు చేస్తాం

పరిశ్రమ నిర్వాహకులకు నోటీసు అందజేసిన మండల పరిషత్ అధికారులు

పరిశ్రమకు నోటీసు అందజేస్తున్న మండల పరిషత్ కార్యాలయం అధికారులు

కేశంపేట, మార్చి 27: కేశంపేట మండలంలో మండల పరిషత్ కార్యాలయం అధికారులు 2024-25 సంవత్సరానికిగాను ఆస్తి పన్ను వసూళ్లను ముమ్మరంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా తూర్పుగడ్డతండా గ్రామ పంచాయతీలోని ఎస్ఎస్ రాజుపాలెం కంపెనీకి ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీవో కిష్టయ్య పరిశ్రమవద్దకు వెళ్లి నిర్వాహకులకు గురువారం నోటీసులు అందజేసి మాట్లాడారు. పరిశ్రమ ఇప్పటి వరకు రూ.40,800 పన్ను బకాయి ఉందన్నారు. వెంటనే పన్ను చెల్లించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని 29 పంచాయతీలకుగాను 18గ్రామ పంచాయతీల్లో పుట్టవానిగూడ, భైర్ఖాన్‌పల్లి, బొదునంపల్లి, చింతకుంటపల్లి, చౌపల్లి, దత్తాయపల్లి, ఇప్పలపల్లి, కోనాయపల్లి, కొండారెడ్డిపల్లి, లేమామిడి, లింగంధన, మంగలిగూడ, నిర్దవెల్లి, పాటిగడ్డ, పోల్కోని గుట్టతండా, పోమాల్‌పల్లి, సుందరాపూర్, తొమ్మిదిరేకుల గ్రామాల్లో 100శాతం పన్ను వసూళ్లు జరిగాయన్నారు. మరో 11గ్రామ పంచాయతీలు పాపిరెడ్డిగూడ, సంతాపూర్, కేశంపేట, అల్వాల, దేవునిగుడితండా, కొత్తపేట, కాకునూరు, ఎక్లాస్‌ఖాన్‌పేట, సంగెం, వేముల్‌నర్వ, తూర్పుగడ్డతండాల్లో కొంతమేర పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు రూ.59,78,657కు రూ.54,43,160 వసూళ్లు చేశామని, త్వరలోనే 100శాతం పన్ను వసూళ్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

కేశంపేట, మార్చి 27: కేశంపేట మండలానికి చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ మీర్ ఆజంఅలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 9గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, మండలానికి చెందిన 63మందికి చెక్కులు మంజూర య్యాయన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

ఉప్పరిగూడ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో నిలదీత

సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ రైతు అంజిరెడ్డి

ఇబ్రహీంపట్నం, మార్చి 27 : కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని రాష్ట్ర ఉత్తమరైతు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అంజిరెడ్డి అన్నారు. గురువారం ఉప్పరిగూడ సహకార సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుభరోసా, బోనస్, రెండులక్షల రుణమాఫీ ఎక్కడ కూడా సక్రమంగా అమలు కాలేదన్నారు. రైతులు పెట్టుబడుల కోసం మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి తలెత్తిందన్నారు. పంటలు ఎక్కడికక్కడ ఎండిపోతుండటంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు నెలకొంటున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులకు ఇబ్బందులు రానియొద్దు

నందిగామ, మార్చి 27: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేగూరు సొసైటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని పీఏసీఎస్ చైర్మన్ అశోక్ అన్నారు. మండలంలోని చేగూరు సొసైటీలో గురువారం చైర్మన్ అశోక్ ఆధ్వర్యంలో మహాజన సభలను నిర్వహించి మహాజన సభకు సంబంధించిన వార్షిక నివేదికను సీఈవో వెంకటయ్య చదివి వినిపించారు. పాలక వర్గం సభ్యులు, రైతులు ఏకగ్రీవంగా తీర్మానానికి ఆమోదం తెలిపారు. రుణాల మంజూరు, వడ్డీలో రాయితీలు కల్పించడం, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పద్మారావు, డైరెక్టర్లు మల్లేశ్, మర్రెడ్డి, పాండు, నర్సింహ, చంద్రశేఖర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

రచయిత వీరేంద్రనాథ్

విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్న రచయిత వీరేంద్రనాథ్

పెద్దఅంబర్‌పేట, మార్చి 27: విద్యార్థులు ఇష్టపడి చదవాలని ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధి కుంట్లూరులోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో గురువారం 'జీవితంలో విజయం సాధించాలంటే' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా యండమూరి వీరేంద్రనాథ్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని, ప్రేమ, సహనం, జ్ఞానం పెంపొందించుకుని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. కాలేజీ ప్రిన్సిపాల్ ఎంబీ రాజు, డైరెక్టర్ రామశేష గిరిరావు, కాలేజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్‌కుమార్, అడ్మిన